# GOVERNMENT DEGREE COLLEGE
## URAVAKONDA - 515 812
(Accredited by NAAC with B Grade)

Affiliated to S K. University, Ananthapuramu


---

## NSS Women Volunteers participated in Elocution Duty 12-03-2023.





# పోలింగ్ కేంద్రాలవద్ద ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల విస్తృత సేవలు

-ప్రశంసలందుకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన 12 మంది వాలంటీర్లు



పోలింగ్ కేంద్రంవద్ద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ మహిళా వాలంటీర్లు

**ఉరవకొండ, మార్చి 13 ప్రభాతవార్త :** పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన 12 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అందించిన సేవలు ప్రశంసలను అందుకున్నాయి. పోలింగ్ ప్రారంభానికి ముందు పోలింగ్ కేంద్రాల వద్దకు చేరుకొని 'మే ఐ హెల్ప్ యు' అనే ప్లకార్డులు ప్రదర్శిస్తూ మహిళ, పురుష వాలంటీర్లు పోలింగ్ ముగిసి బ్యాలెట్ బాక్సులు జిల్లా కేంద్రానికి తరలించేంతవరకు కూడా సేవలందించారు. ఓటరు పోలింగ్ కేంద్రానికి చేరుకోనే వారి సందేహాలను నివృత్తిచేసి వారికి తగిన సూచనలలివ్వడం, ఎవరైనా నడవలేనివారు, దివ్యాంగులు వస్తే వారిని ట్రై సైకిళ్లలో పోలింగ్ కేంద్రంవద్దకు తీసుకెళ్లడం లాంటి సేవలకు అందరి ప్రశంసలు లభించాయి.




## ఉరవకొండలో ఎస్పీ ఆకస్మిక తనిఖీ

ఉరవకొండలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ ఫక్కీరప్ప పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని పోలీస్ అధికారులకు, సిబ్బందికి సూచించారు. పోలింగ్ జరిగే ప్రాంతంలో డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవలను ఎస్పీ అభినందించారు.




Shot on Y11
Vivo AI camera
2023.03.13 08:58

# బ్రెయిన్ సర్జరీ చేయించుకొని కూడా ఓటు వేయడానికి వచ్చిన 80 ఏళ్ల విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు పాల్తూరు శివయ్య

## -వీల్‌చైర్‌లో పోలింగ్ కేంద్రానికి తీసుకొచ్చిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు



ట్రై సైకిల్‌లోవచ్చిన విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు పాల్తూరు శివయ్య

**ఉరవకొండ, మార్చి 13 ప్రభాతవార్త :** కేవలం 10 రోజుల క్రితం బ్రెయిన్ (క్రేనియాటమి) ఆపరేషన్ చేయించుకున్న పట్టణానికి చెందిన 80 సంవత్సరాల వయసు గల విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు పాల్తూరు శివయ్య సోమవారం జరిగిన పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో పట్టభద్రుల ఓటును వినియోగించుకొని అందరికీ ఆశ్చర్యపోయేలా చేశారు. ఇద్దరు కొడుకులతో కలిసి తలకు పెద్ద కట్టుతో కారులో పోలింగ్ కేంద్రానికి వచ్చిన ఆయన్ను ఎన్నికల విధులకు వినియోగించబడిన స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు వీల్‌చైర్‌లో కూర్చోబెట్టి కుదుపులు ఉండకూడదని వీల్‌చైర్‌ను ఎత్తుకొనిమరీ ఆయన్ను పోలింగ్ కేంద్రంకు తీసుకెళ్లగా ఆయన పట్టభద్రుల ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆయన్ను పోలింగ్ కేంద్రానికి వీల్‌చైర్‌లో ఎత్తుకొని తీసుకురావడంతో క్యూలైల్లో నిల్చున్న వారందరూ అవాక్కవ్వాల్సి వచ్చింది. ఓటు హక్కు ఉండీ కూడా ఏవో సాకులతో హక్కును వినియోగించుకోని వారున్న నేటి పరిస్థితుల్లో ఆయన అందరికీ స్ఫూర్తిప్రధాతగా నిలిచారని చెప్పవచ్చు. నా ఓటు హక్కును నేను తప్పకుండా వినియోగించుకోవాలన్న ఉద్దేశంతోనే ఎంత ఇబ్బందిగా ఉన్నా వచ్చాయని వృద్ధుడైన విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు పాల్తూరు శివయ్య అన్నారు.

1:45 PM 74




**అనంత: 'వారెవ్వా.. నడవలేని స్థితిలోనూ ఓటేశాడు'**

ఓటు హక్కును వినియోగించుకునేందుకు యువకులే కాదు వృద్ధులు కూడా పోటీ పడుతున్నారు. ఉరవకొండ పోలింగ్ కేంద్రానికి పాల్తూరు శంకరయ్య అనే గ్రాడ్యుయేట్ నడవడానికి ఇబ్బందిగా ఉన్నా.. ఓటు వేసేందుకు వారి కుటుంబ సభ్యుల సహాయంతో పోలింగ్ కేంద్రానికి వచ్చారు. వీల్ చైర్‌లో రెవెన్యూ సిబ్బంది తీసుకెళ్లి ఓటు వేయించారు. యువకులతో పాటు వృద్ధులు, బాలింతలు సైతం ఓటు వేసేందుకు పోటీ పడుతున్నారు.

12:17 PM / 15 of 133 Stories

108 3 1